ఎమ్మెల్యే అధ్యక్షతన సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి- పూతలపట్టు: పూతలపట్టు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు అధ్యక్షన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతిఒక్క లబ్ధిదారులకి అందేవిధంగా అధికారులు పనిచేయాలని సూచించారు. స్థానిక ఎంపీటీసీ జడ్పిటిసిలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయభాస్కర్, ఎంపీడీవో గౌరీ, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో జిల్లాకు మూడో స్థానం

ప్రజల వద్దకు వెళ్లి వైద్యం అందించాలి : కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్ : పేదలకు వారున్న చోటికి వైద్యులు వెళ్లి వైద్యం చేయడం, మందులు సరఫరా చేయడం పట్ల ప్రజలలో వైద్యుల పట్ల మరింత అభిమానం పెరగడంతో పాటు నమ్మకం, ధైర్యం కలుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ అన్నారు. రాష్ట్రంలో చిత్తూరు జిల్లా ఫ్యామిలీ డాక్టర్ ఒక మాసం పూర్తిచేసుకున్న సందర్భంగా జిల్లా మూడవ స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. వీకోట మండలంలోని ఓగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు డాక్టర్లు 100శాతం పైగా గ్రామాలను సందర్శించడంతోపాటు పలువురికి వైద్యసేవలు అందించడం జరిగింది. అదేవిధంగా పుంగనూరు నియోజకవర్గంలోని కల్లూరు ఆరోగ్య కేంద్రం డాక్టర్ నాలుగో స్థానం లభించిందని, మొదటిస్థానం రాజేష్ నాయక్ ఓగు, రెండవ స్థానం సోమశేఖర్ విజయపురం, మూడవస్థానం నారాయణస్వామి గంగవరం, నాలుగవ స్థానం జానకి కల్లూరు, ఐదవ స్థానం నందిని ఓబులను జిల్లా కలెక్టర్ అభినందిస్తూ వారికి సన్మానం చేశారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీహరి, డిహెచ్ఎస్ నాయక్, ఫ్యామిలీ డాక్టర్ జిల్లా అధికారి హరినాథ్‌రెడ్డి, శ్రీనివాసరావు ఇతర వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ సేవలు అందిస్తున్న వైద్యులతో డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శ్రీహరి

వైద్యులపట్ల నమ్మకం పెరిగింది..
– డాక్టర్ రాజేష్ నాయక్, ఓగు పిహెచ్‌సి వికోట మండలం

డాక్టర్ అంటే అందుబాటులో ఉండరు పేషెంట్‌కు కావలసిన సమయం వెచ్చించడానికి కష్టమవుతుందనే భావన గతంలో ప్రజల్లో ఉండేది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం ద్వారా ఫ్యామిలీ ఫిజీషియన్‌గా గ్రామాలకు వెళ్లినప్పుడు గ్రామస్తులు మమ్మల్ని ఆహ్వానించే విధానం చాలాగొప్పగా ఉంది. సరైన వైద్యసహాయం అందిస్తామని వారికి నమ్మకం కలిగించడం జరిగింది. అదేవిధంగా దీర్ఘకాలిక రోగులకు మరింత నమ్మకం కలిగిస్తూ వారికి వైద్యసహాయం చికిత్సలు నిర్వహించడం వారు గౌరవంగా మమ్మల్ని ఆహ్వానించడం జరుగుతుంది. ఇది గొప్ప నిర్ణయం ఆరోగ్య వ్యవస్థలు మరొక విప్లవంగా భావిస్తున్నాం.

గ్రామాల్లో వైద్యం అందించడం బాగుంది
– డాక్టర్ జానకి, కల్లూరు పిహెచ్‌సి పులిచెర్ల మండలం

గ్రామాలకు వెళ్ళినప్పుడు ప్రజలు వైద్యులంటే గౌరవం చూపుతున్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల వైద్యుల పట్ల మరింత గౌరవం కలుగుతుంది. ప్రతినెలా మా గ్రామాలకు వస్తే మా ఆరోగ్యం బాగుంటుందని చాలామంది మాతో అంటున్నారు. అనేక చికిత్సలు పరీక్షలు చేయడంతో పాటు అవసరమైతే పై ఆసుపత్రులకు పంపడం కూడా జరగడం పట్ల నమ్మకం కలుగుతుంది. ముఖ్యంగా ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్లు చేయించుకున్న వారికి వారి ఇంటి వద్దనే వారికి కావాల్సిన వైద్యం అందించడం వారిలో ధైర్యాన్ని కల్పించడం జరుగుతోంది.

రాజకీయాలకతీతంగా

ప్రజలకు సంక్షేమ పథకాలు

డిప్యూటీ సీఎం నారాయణస్వామి

ప్రజాశక్తి- గంగాధరనెల్లూరు: వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చినట్లు డిప్యూటీ సీఎం నారాయణస్వామి తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం వేపంజేరి పంచాయతీ ముసలయ్య గారిపల్లి, వేపంజేరి దళితవాడ, సర్విరెడ్డిపల్లి, సర్విరెడ్డిపల్లి ఎస్టీకాలనీలో అధికారులు, వైసిపి నాయకులతో కలిసి డిప్యూటీ సీఎం ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కూడా అమలు చేయని విధంగా నవరత్నాల పథకంతో ప్రజలకు చేయూత అందిస్తున్నట్లు పేర్కొన్నారు. టిడిపి, జనసేన, కాంగ్రెస్ నాయకులందరూ సీఎం జగన్మోహన్ రెడ్డిని టార్గెట్ చేసి లేనిపోని విమర్శలు చేయడం వారి దివాలా కోరుతనానికి నిదర్శనం అన్నారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం 175 ఎమ్మెల్యే సీట్లకు 175 క్లీన్ స్వీప్ చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీదేవి, తహశీల్దార్ ఇన్బనాదన్, ఐసిడిఎస్ సిడిపిఓ వినీతశ్రీ, ఏఈలు గాయత్రి, సుగుణాకర్ రావు, వేపంజేరి మాజీసర్పంచ్ వరదరాజులురెడ్డి, ఎంపీటీసీ రామచంద్రా రెడ్డి, వైసిపి నాయకులు సురేందర్‌రెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, గుణశేఖర్‌రెడ్డి, వెంకటరెడ్డి, చిట్టిబాబు మొదలి, వెంకటేష్‌లు రెడ్డి, శంకర్ మొదలి, అయ్యప్ప, శ్రీ బాబు, కేశవులు, పాల్గొన్నారు.

ముసలయ్యగారిపల్లిలో పర్యటిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

స్పందనకు 141 అర్జీలు

అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ హరినారాయణన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం ప్రతి సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్‌లతో కలసి జిల్లా నలుమూలల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. మొత్తం 141 అర్జీలు రాగా, ఇందులో రెవెన్యూశాఖకు సంబంధించి 96, సర్వేసెటిల్మెంట్, ల్యాండ్ రికార్డు శాఖకు 9, హౌసింగ్ శాఖ 8, సంక్షేమ శాఖ 3, పంచాయత్ రాజ్ శాఖకు 6, పోలీసు శాఖకు 4, ఇతరులు 15 అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు జిల్లా కలెక్టర్, జెసి, డిఆర్‌ఓకి అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల మీద తరచూ సమీక్షిస్తున్నారని, జిల్లా అధికారులు వచ్చిన అర్జీల మీద సత్వరం చర్యలుగైకొని పరిష్కరించాల్సిందిగా జెసి, డిఆర్‌ఓను, జిల్లా అధికారులను ఆదేశించారు. వివిధశాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలకు పరిష్కార వేదిక 'స్పందన'

స్పందన కార్యక్రమంలో అర్జీదార్లతో మాట్లాడుతున్న ఎస్‌పి రిషాంత్‌రెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా ఎస్‌పి రిషాంత్‌రెడ్డి సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. స్పందన ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకూడదని సూచించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా ఎస్‌పి, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జగదీష్‌ని కలసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ ఫిర్యాదులకు స్పందిస్తూ త్వరితగతిన విచారణ జరిపి న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 23 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు.

సత్వరం స్పందన వినుతుల పరిష్కారం

స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న నగర కమిషనర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి అందే వినతులపై క్షేత్రస్థాయిలో విచారించి వేగంగా పరిష్కరించాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన 'స్పందన' కార్యక్రమంలో కమిషనర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈసందర్భంగా గతవారం అందిన వినతుల పరిష్కారంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీలపై అధికారులు క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పర్యటించాలని, సమస్యపై సదరు అర్జీదారులతో చర్చించాలన్నారు. సోమవారం నాటి స్పందన కార్యక్రమంలో శ్రీకష్ణ కాలనీలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని, శ్రీనగర్ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించాలని స్థానికులు వినతి పత్రాలు అందించారు. టీపివో -2, ఇంజనీరింగ్ -1, ప్రజారోగ్య విభాగం -1 చొప్పున మొత్తం 4 వినతులు అందాయి. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ ధనలక్ష్మీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం

స్టేజీల వారీగా నిర్మాణాలు జరగాలి: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్
పట్టణ ప్రాంతాలలో గృహ నిర్మాణాలు వేగవంతంగా చేయాలని అదేవిధంగా పంపిణీ చేసిన సిమెంట్ ఆధారంగా పనులు నిర్వహించాలని, ఇంకా రుణాలు పొందని వారికి మంజూరు చేయాలని కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అన్నారు. సోమవారం సాయంత్రం గహనిర్మాణ పనులు గురించి జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, హౌసింగ్ పీడీ పద్మనాభంతో కలసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ప్రాంతాల్లో గృహనిర్మాణ పనులు వేగవంతం చేయాలని రోజువారి నిర్మాణాలను ప్రణాళిక బద్ధంగా చేయాలన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లోనూ సచివాలయం పరిధిలో ప్రణాళికల ప్రకారం లక్ష్యాలను చేరేలా చూడాలన్నారు. రుణాలు, సిమెంట్ తీసుకొన్న వారందరు తప్పనిసరిగా నిర్మాణాలు చేసేలా చూడాలన్నారు. అవసరమైతే నిర్మాణ సామాగ్రి అందేలా చూడాలని అన్నారు. తక్కువ నిర్మాణాలు చేసిన వారిని క్షేత్రస్థాయిలో అలా ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. వచ్చేవారం మరింత నిర్మాణాలను పెంచాలని, వచ్చే నెల 21నాటికి గహనిర్మాణాలను సామూహికంగా ప్రారంభించాలన్నారు. గృహనిర్మాణ ఇంజనీరింగ్ అధికారులు ఎంపీడీవోలు, క్షేత్రస్థాయి ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

నాడు- నేడు పనులు వేగవంతంగా పూర్తిచేయాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో రెండో విడత నాడు- నేడు పనులను వేగవంతం చేయాలని రివాల్వింగ్ ఫండ్ ఎప్పటికప్పుడు ఖర్చుపెట్టాలని, అన్ని కాంపోనెంట్లు పనులు జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ అన్నారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఏపీసి వెంకటరమణారెడ్డి, డీఈవో విజయేందర్‌రావుతో కలిసి ఎంపీడీఓలు, ఎంఈఓలు, ఇంజనీరింగ్ సిబ్బందితో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నాడు- నేడు ద్వారా 1,213 పాఠశాలలలో వివిధ రకాల పనులు జరుగుతున్నాయని తెలిపారు. 246 పాఠశాలలో 80శాతం కన్నా తక్కువ పనులు జరిగాయని, పనులు వేగంగా చేయాలన్నారు. ఈసందర్భంగా తక్కువ పనులు చేస్తున్న పాఠశాలలను సంబంధిత అధికారులతో అందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గత మూడు రోజులుగా సిమెంట్ రావడం జరుగుతుందని, సిమెంటుకు సంబంధించిన బిల్లులు ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలన్నారు. ఆ విధంగా చేసినప్పుడే రానున్న కాలంలో కంపెనీలు సిమెంట్ పంపడం జరుగుతుందని తెలిపారు. లేదంటే తిరిగి ఆలస్యం అవుతుందని ఆ విధంగా జరగకూడదని సూచించారు. 12 మండలాలు 60శాతం కన్నా తక్కువ పనులు నిర్వహిస్తున్నారని అందుకు సంబంధించి పనులను వేగవంతం చేస్తూ బిల్లులను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేసి రివాల్వింగ్ ఫండ్ వచ్చేలా చూడాలన్నారు. దీంతోపాటు ఇచ్చిన నిధులు ఖర్చు చేస్తేనే తిరిగి రివాల్వింగ్ ఫండ్ వస్తుందన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయన్

ప్రాణం చాలా విలువైంది

అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్) శ్రీనివాసరావు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రాణం చాలా విలువైనది.. మన కొద్దిపాటి నిర్లక్ష్యం తీరని శోకాన్ని మిగుల్చుతుంది.. రోడ్డు ప్రమాదాలలో మరణించడం, గాయపడడం, అంగ వికలాంగులవ్వడం దురదష్టకరమని, మన కొద్దిపాటి జాగ్రత్తలే మన ప్రాణాలని కాపాడతాయని జిల్లా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ డాక్టర్ కెవి.శ్రీనివాస రావు అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి జిల్లా పోలీసువారు పలురకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా మోటార్ సైకిల్లో ప్రయాణం చేసేవారు ఎక్కువగా ప్రమాదాల భారిన పడడం చాలా భాధాకరమన్నారు. మానవ తప్పిదాల వలన జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడం, రోడ్డుభద్రత నియమాలపట్ల అవగాహనా కల్గించాలనే లక్ష్యంతో జిల్లా ఎస్‌పి రిశాంత్‌రెడ్డి ఆదేశాలపై చిత్తూరు జిల్లా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ డాక్టర్ శ్రీనివాసరావు, ట్రాఫిక్ డీఎస్పీ తిప్పేస్వామి, ట్రాఫిక్ ఎస్ఐ జయప్ప, సిబ్బందితో సోమవారం స్థానిక పివికెఎన్ కాలేజీలో విద్యార్థులకు రోడ్డుభద్రత నియమాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ మాట్లాడుతూ ఎక్కువ శాతం విద్యార్థులు హెల్మెట్ ధరించక పోవడం వలన చనిపోతున్నారని, ఒకవేళ హెల్మెట్ ధరించి ఉంటే ప్రాణాలతో బయటపడివుండేవారని గుర్తుచేశారు. పట్టణంలోని ప్రముఖ కాలేజీల విద్యార్థులపై నిఘా ఉంచుతామని, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపే విద్యార్థుల వాహనాలను స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తెచ్చి విద్యార్థి తల్లిదండ్రులను పిలిచి కౌన్సిలింగ్ ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో పివికెయన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆనందరెడ్డి, 500 మంది విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ ఆపరేషన్ శ్రీనివాసరావు

గ్రీన్ అంబాసిడర్లు మాకొద్దు.. జీతాలు ఇవ్వలేం..!

సర్వసభ సమావేశంలో పలువురు సర్పంచుల ఆవేదన

ప్రజాశక్తి- ఎస్ఆర్‌పురం: మండల కేంద్రమైన ఎస్ఆర్.పురం మండలంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ సరిత అధ్యక్షతన సోమవారం మండల అభివద్ధి కార్యాలయంలో నిర్వహించారు. ఈసమావేశంలో భాగంగా ఎంపీడీవో కష్ణయ్య మాట్లాడుతూ సభ్యులు తమ సమస్యలను అధికారుల దష్టికి తీసుకురావాల్సి ఉందని సూచించారు. ఈక్రమంలో శాఖలవారీగా అధికారులు తమపరిధిలో ఉన్న విధులను వివరించారు. ఈ సమావేశంలో పలువురు సర్పంచులు మాట్లాడుతూ... ప్రజలు తమపై నమ్మకం ఉంచి గెలిపించారని వారికి విద్యుత్ దీపాలు, తాగునీరుకి బోర్ల మరమ్మతులు లాంటి కనీససౌకర్యాలు కల్పించడానికి కూడా పంచాయతీలో నిధులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది సర్పంచులు గ్రీన్ అంబాసిడర్లే మాకొద్దు అని నినాదాలు చేశారు. దీంతో పలువురు సర్పంచులు పంచాయతీలకు నిధులు రావడం లేదని వచ్చిన డైవర్ట్ అవుతున్నాయని, మిగిలిన నిధులతో గ్రీన్‌అంబాసిడర్ల జీతాలు, విద్యుత్ చార్జీలు చెల్లించడానికి సరిపోతుందని, నిర్వహించడం చాలా కష్టంగా ఉందన్నారు. సచివాలయాలకు దారి కల్వర్టు కోసం నిధులు కేటాయించాలని సంబంధిత అధికారులు అడిగారు. 15 ఫైనాన్స్ నుంచి ఇలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని జడ్పిటిసి రమణ ప్రసాద్‌రెడ్డి సర్పంచులకు సూచించారు. ఈ సమస్య ఒక మండలందే కాదని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమస్యని దీనికి పరిష్కారం రాష్ట్రస్థాయిలో తీసుకోవాలని జడ్పిటిసి అన్నారు. ఈ సమస్యను ఉన్నత అధికారుల దష్టికి తీసుకెళ్తామని ఎంపీడీవో కష్ణయ్య సర్పంచులకు హామీ ఇచ్చారు. అనంతరం శాఖలవారీగా రివ్యూ నిర్వహించారు. హౌసింగ్‌లో లేబొట్లకు బిల్లులు పెట్టాలని పలువురు సర్పంచులు డీఈ వెంకటేశ్వర్లు అడిగారు. దీనిపై స్పందించిన డీఈ విషయం కలెక్టర్ దష్టికి తీసుకెళ్లామని దీంతోపాటు మరో 2200 గహాలు కొత్తగా మంజూరు కోసం సిఫార్సు లేఖలు పంపినట్లు తెలిపారు. అసంపూర్తి గహాలు పూర్తిచేయడం కోసం ప్రజాప్రతినిధులు కషి చేయాలని కోరారు. రెవెన్యూలో అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటుందని తహశీల్దార్ కార్యాలయం అవినీతిమయమైందని సభ్యులు తహశీల్దార్‌పై ఆరోపణలు చేయడంతో తాను అవినీతికి పాల్పడినట్లు నిరూపిస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని, లేనిపోని ఆరోపణలు చేయొద్దని తహశీల్దార్ షబ్బీర్ బాష అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సరిత, షేక్షావలి, జెడ్పిటిసి రమణ ప్రసాద్‌రెడ్డి, ఇరిగేషన్ డీఈ చంద్రప్రకాష్, ఎంపీడీవో కష్ణయ్య, ఎస్బైి డిసిసిబి డైరెక్టర్ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఎంపీటీసీలు సర్పంచులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

సదుంలో వెటర్నరీ కళాశాల నిర్మాణం కోసం స్థలపరిశీలన

ప్రజాశక్తి- సోమల : మండల కేంద్రమైన సదుంలో వెటర్నరీ కళాశాల నిర్మాణం కోసం స్థలపరిశీలన ప్రజాప్రతినిధులు, అధికారులు చేపట్టారు. 10కోట్ల రూపాయల నిధులతో సదుం ఎర్రాతివారిపల్లె మార్గమధ్యంలోని స్థలాన్ని పరిశీలించి ఎంపిక చేశారు. రాష్ట్ర వైసిపి కార్యదర్శి పెద్దిరెడ్డి మాట్లాడుతూ మంత్రి రామచంద్రారెడ్డి ఆదేశానుసారం వెటర్నరీ కళాశాల నిర్మాణ కోసం స్థలపరిశీలన చేశామని పనులు వెంటనే ప్రారంభిస్తామన్నారు. ఇప్పటికే కళాశాల తరగతి గదులు ప్రారంభించి విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, నిర్మాణపనులు పూర్తికాగానే శాశ్వత భవనంలోకి మార్చనున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్వీ వెటర్నరీ కళాశాల డీన్ బ్రహ్మయ్య, రిజిస్ట్రార్ రవి, ఎస్టేట్ ఆఫీసర్ నగేష్, జడ్పిటిసి సోమశేఖర్‌రెడ్డి, తహశీల్దార్ చంద్రశేఖర్, మంత్రి వ్యక్తిగత సహాయకులు మునితుకారం తదితరులు పాల్గొన్నారు.

వెటర్నరీ కళాశాల నిర్మాణం కోసం స్థలపరిశీలన చేస్తున్న అధికారులు

గిరిజనుల భూసమస్యలు పరిష్కరించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

భూసమస్యపై వినతిపత్రం అందజేస్తున్న కృష్ణాపురం గిరిజనులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తవనంపల్లి మండలం కృష్ణాపురం గిరిజనులకు ఎస్టీ కమిషన్ ఆదేశాల ప్రకారం భూసమస్యలను పరిష్కరించాలని సోమవారం జిల్లా కలెక్టర్ మరియు గిరిజన సంక్షేమ అధికారి ఎం.హరినారాయణన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, రాష్ట్ర యానాది సంఘం మహిళ అధ్యక్షురాలు సావిత్రమ్మ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో యానాదులు భూములు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, అందరికీ ప్రభుత్వభూములు కేటాయించాలని విన్నవించారు. రాష్ట్ర ఎస్టీ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఎస్టీలకు సర్వేచేసి భూమిలేని వారికి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. దీనిపైన స్పందించిన అధికారులు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి అర్హులైన వారందరికీ భూములు ఇచ్చే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కష్ణాపురం గిరిజనలు పాల్గొన్నారు.

ఏనుగుల దాడిలో పంట నష్టం

- వరి, చెరకు ధ్వంసం - సంఘటన స్థలాన్ని పరిశీలించిన వీఆర్వో

ప్రజాశక్తి- సోమల : సదుం మండలంలోని మూడు గ్రామాల పరిధిలో పలువురి రైతులకు చెందిన వరి, చెరకు పంటలపై ఏనుగుల గుంపు దాడిచేసి రైతులకు తీవ్రనష్టాన్ని కలిగించాయి. పోతంవారిపల్లి, ఉప్పరపల్లి, నల్లరాళ్లపల్లి గ్రామాల పరిధిలోని జి. మోహన చెరకుతోట, సుశీలమ్మ వరి, వై.రాధాకష్ణ వరి, మామిడి చెట్లు, రమేష్, సుబ్రమణ్యం, గణేష్ అనే రైతులకు చెందిన పంటల పై దాడి చేసి తీవ్ర నష్టాన్ని కలిగించాయని తెలిపారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధిత రైతులు వేడుకుంటున్నారు. సంఘటన స్థలానికి వీఆర్వో పురుషోత్తం పరిశీలించి నివేదికలను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు.

ఏనుగుల దాడిలో ధ్వంసమైన వరి పైరును పరిశీలిస్తున్న వీఆర్వో

వైద్యసేవలు అందక తల్లీబిడ్డ మృతి!

ప్రజాశక్తి- రామకుప్పం: వైద్యసేవలు అందక తల్లీబిడ్డ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రాజుపేట గ్రామపంచాయతీ యానాది కాలనీలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. యానాది కాలనీ చెందిన లక్ష్మణ్ భార్య కష్ణవేణి ఆదివారం రాత్రి తనఇంట్లోనే కవల పిల్లలకు జన్మనిచ్చింది. అనంతరం అపస్మారక స్థితిలోకి చేరుకోవడంతో 108ద్వారా రామకుప్పం ప్రభుత్వం ప్రాథమిక ఆసుపత్రికి తరలించారు. ఇక్కడ సకాలంలో వైద్యులు లేకపోవడంతో కుప్పం ఏరియా ఆసుపత్రికి తరలించారు. తల్లీబిడ్డకు పరిస్థితి విషమించడంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించిగా చికిత్స పొందుతూ మతిచెందినట్లు తెలిపారు. రామకుప్పం ప్రాథమిక ఆసుపత్రికి ఇద్దరు వైద్యాధికాలను నియమించినా ఫలితం లేకపోయిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుప్రతిలో సరైన సమయంలో వైద్యులు ఉండి వైద్యం అందించి ఉంటే తల్లీబిడ్డ బతికేవారని వాపోయారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి- గంగవరం: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నేడు మండల సాధారణ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఇన్‌ఛార్జి ఎంపిడిఓ శివప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగవరం మండలంలోని అన్నిశాఖల అధికారులు ప్రజాప్రతినిధులు సచివాలయ సిబ్బంది తప్పక హాజరు కావాలని కోరారు. ఈకార్యక్రమం ఎంపీపీ వెంకటరమణా ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించబడునని కావున తప్పక అందరూ హాజరు కావాలని కోరారు.

సంక్షేమ రథసారధికి జననీరాజనాలు

ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్

ప్రజాశక్తి- వీకోట: రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమ పథంలో ముందుకు నడిపిస్తున్న రథసారథి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర నలుమూలల జననీరాజనాలు లభిస్తున్నాయని పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని బోయ చిన్నాగనపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో వారు ప్రతి గడపకు వెళ్లి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీలకు అతీతంగా అర్హత ప్రామాణికంగా అభివద్ధి సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని ప్రతి నిరుపేదకు అందే విధంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పక్కా గహాలు మంజూరు చేస్తామని మధ్యవర్తులు దళారీ వ్యవస్థ లేని పారదర్శక పాలనలో ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు నుండి అందిన పలు ఫిర్యాదులను తక్షణం పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజ్, వైస్ ఎంపీపీలు లక్ష్మణ్‌రెడ్డి, తమీం ఖాన్, సింగిల్ విండో అధ్యక్షులు గోపిరెడ్డి, దవనం పాల్గొన్నారు.

ఇంటర్న్‌షిప్‌లో ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి- కార్వేటనగరం: ఇంటర్న్‌షిప్‌లో ఉపాధి అవకాశాలు సులభంగా అందిపుచ్చుకోవచ్చని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విజయులురెడ్డి తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఫిజిక్స్ అధ్యాపకులు రాజశేఖర్ ఆధ్వర్యంలో ఇంటర్న్‌షిప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేఆర్ ఇండిస్ట్రీ అధినేత డాక్టర్ కేసీ కమలాకర్‌రెడ్డి విచ్చేసి మాట్లాడారు. విద్యార్థులు చదువుకునే సమయంలోనే ఉపాధిపై అవగాహన కలిగి ఉండాలని దానికి తగిన విధంగా ఇంటర్న్‌షిప్ ద్వారా ఉపాధికి కావాల్సిన నైపుణ్యాలను అందిపుచ్చుకోవడంతో ఉపాధి సాధనలో విజయం సాధించవచ్చని తెలిపారు. వైస్‌ప్రిన్సిపాల్ బాలసుబ్రమణ్యం ఆచారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోండి : తహశీల్దార్

ప్రజాశక్తి- యాదమరి: మండల పరిధిలోని 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలని యాదమరి తహశీల్దార్ వై.చిట్టిబాబు కోరారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల ఆఫీసర్ ఆదేశానుసారం 11 నవంబరు 22 నుండి 8 డిసెంబర్ 22 మధ్య ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదుకు అర్హులని తెలిపారు. అలాగే 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఫారం 6, 7, 8 మరియు 8ఏ అర్హులైన వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండలపరిధిలోని బిఎల్ఓలు గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్ బూత్ పరిధిలో ఉన్న కుటుంబాల్లో 18 సంవత్సరాలు పూర్తి అయిన అందరిని ఓటుహక్కు దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. శని, ఆదివారాల్లో బిఎల్వోలు ప్రత్యేక నూతన ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టాలన్నారు. అలాగే రోజు వారి కేటాయించిన పోలింగ్ బూత్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉండాలని కోరారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని వినతి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని జిల్లా బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షులు బుస నాగరాజు గౌడ్ అన్నారు. సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చిత్తూరు జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో 2.5శాతం వున్న ఈడబ్ల్యుఎస్ వర్గాల వారికి 10శాతం రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు ద్వారా అమలు పరచడం దారుణంగా వుందన్నారు. రాష్ట్రంలో 139 సామాజికవర్గాలకు 27 శాతం రిజర్వేషన్లు అమలు పరచడం దారుణమన్నారు. జిల్లా బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు సురేంద్రయాదవ్, బిసి నాయకులు విజి.శివ, ఆంధ్రప్రదేశ్ మానవ హక్కుల కన్వీనర్ బుల్లెట్ రవి, బిసి నాయకులు నరసంహారెడ్డి, దీనదయాళ్, రెడ్డప్ప, వినోద్, దొరబాబు, ఆనందకుమార్, వి.బాబు, సంతోష్, కె.బాలాజీ, గోపినాథ్, కుమారస్వామి, శివయ్య, హరి తదితరులు పాల్గొన్నారు.

వైద్యసేవలు సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి- యాదమరి: ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యాదమరి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొట్టాల సచివాలయంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ వైద్యసేవలను మొదటిసారిగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ సురేష్‌బాబు ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం జరిగింది. కమ్యూనిటీ హెల్త్‌ఆఫీసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రజల వద్దకే వైద్యసేవలు తీసుకురావాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు, దీని ద్వారా ప్రజలకు అవసరమయ్యే 67 రకాల మందులను మీగ్రామానికి వచ్చి అందించడం జరుగుతుందన్నారు. గ్రామంలోని ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి వినోద్ మాట్లాడుతూ ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమంలో అందించే వైద్యసేవలను గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నిర్మల, మేల్ హెల్త్ అసిస్టెంట్ సురేంద్ర నాథరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పి దివ్యశ్రీ, మహిళా ఆరోగ్య కార్యకర్త శైలజ, ఆశాలు కళవతి, మీరా తదితరులు పాల్గొన్నారు.

29 మంది విద్యార్థులకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి- సోమల: 55వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమల ప్రాథమిక పాఠశాల జడ్పీ ఉన్నతపాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన వకత్వ చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన 29మంది విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. గ్రంథాలయాధికారి రామకష్ణ, విశ్రాంత గ్రంథాలయ అధికారి రవీంద్రారెడ్డి, గ్రంథాలయ నిర్మాణ స్థలదాత నాగ వేణమ్మ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివరత్నమ్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పుస్తకపఠనం ద్వారా విద్యార్థులు జ్ఞానాన్ని పెంపొందించుకొని ఉన్నత శిఖరాలకు చేరవచ్చునని పలువురు వక్తలు విద్యార్థులకు సూచించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలిని స్థలదాతను విశ్రాంత గ్రంథాలయ అధికారిని ఘనంగా సన్మానించారు. పాఠశాల సిబ్బంది కిరణ్, యతీశ్వర, జ్యోతిశ్వరుడు, నాగయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీ కోసం పనిచేసే వారికే మొదటి ప్రాధాన్యత

సమావేశంలో మాజీ మంత్రి అమరనాథ రెడ్డి

ప్రజాశక్తి- పలమనేరు: పార్టీ కోసం పనిచేసే వారికే పార్టీలో మొదటి ప్రాధాన్యత, గుర్తింపు ఉంటుందని మాజీ మంత్రి అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో సోమవారం నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిటీ ఇన్‌ఛార్జిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల వేడి మొదలవుతున్న తరుణంలో బూత్, సెక్షన్ లెవెల్‌లో సభ్యులను ఏర్పాటు చేసుకుని గ్రామస్థాయిలో పార్టీ పూర్తి పటిష్టత సాధించాలన్నారు. వచ్చే ఏడాది జనవరి 27న జిల్లాలో లోకేష్ బాబు పాదయాత్ర మొదలవుతుందని 15 రోజులపాటు జిల్లాలో ఈ యాత్ర సాగబోతుందన్నారు. ఆ యాత్ర పూర్తయిన వెంటనే నియోజకవర్గం పైనే పూర్తి దష్టి సారిస్తానని, బూత్, సెక్షన్ లెవల్‌లో సభ్యులను ఏర్పాటు చేసుకొని గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాలను చేపట్టాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా ఓటర్ లిస్టుపై ప్రత్యేకదష్టి పెట్టాలన్నారు. 2019 ఎన్నికల ఓటర్ లిస్టుకు ఇప్పటి ఓటర్ లిస్ట్‌తో పోలిస్తే ఎక్కువ తొలగింపులు జరిగినట్లు తెలిసిందన్నారు. కాబట్టి దానిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రస్తుతమున్న ఓటర్‌లిస్టులో ఖచ్చితమైన సమాచారాన్ని రాబట్టేందుకు వీలుందని, సెక్షన్ స్థాయిలో సరైన టీమును ఏర్పాటు చేసుకుంటే కులాలవారీగా అవగాహనకు రావచ్చునన్నారు. దీంతో పార్టీ భవిష్యత్తు కార్యక్రమాలను చేసుకునేందుకు వీలు ఉంటుందన్నారు. ఇకపై పార్టీలో కరెక్టుగా లేకుంటే కత్తిరింపులు తప్పవని క్లారిటీతో ఉండాలని ద్వంద్వ వైఖరి ప్రదర్శించే వాళ్ళని ఉపేక్షించేది ఇకపై ఉండబోదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామచంద్ర నాయుడు, బ్రహ్మయ్య, చాంద్ బాషా, సుబ్రహ్మణ్యం గౌడు, ఖాజా, మండలాధ్యక్షులు రంగనాథ్, కిషోర్ గౌడ, సోమశేఖర్ గౌడ్, ఆనంద్, నాగరాజురెడ్డి, గిరిబాబు, గ్యాస్ నాగరాజు, మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పులివర్తి నాని పుట్టినరోజు సందర్భంగా

అన్నదానం

దుపట్లు పంపిణీ చేస్తున్న టిఎన్ఎస్ఎఫ్ నాయకులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు పులివర్తి నాని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ప్రభుతేజ ఆధ్వర్యంలో స్థానిక చిత్తూరు మార్కెట్‌చౌక్‌లో ఉదయం అన్నదానం నిర్వహించారు. అనంతరం కన్నయ్యనాయుడు కాలనీ గంగనపల్లి సర్కిల్లోని వద్ధాశ్రమంలో దుప్పట్ల పంపిణీ చేశారు. గాంధీ విగ్రహం వద్ద అన్నదానం చేయడంతో పాటు పలుచోట్ల కేక్ కటింగ్‌లు జరిగాయి. కార్యక్రమంలో నగర ప్రధానకార్యదర్శి దుర్గాచౌదరి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ముత్తు ప్రసాద్, పార్లమెంట్ కార్యదర్శి జీవన్ కుమార్, నగర అధ్యక్షులు జగన్, గుడిపాల మండల అధ్యక్షులు శ్యాంప్రసాద్, రూరల్ మండల అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, నాయకులు రాజకుమార్, సందీప్, సుధాకర్, హర్ష, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వెదురు కుప్పం: చిత్తూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పులివర్తి నాని జన్మదినం సందర్భంగా సోమవారం మండలంకు చెందిన పి.మోహన్‌మురళి, గాలి బాబునాయుడు, శ్రీరాములు రెడ్డి, శివ, బియం.రవి, సుధాకర్, ఉదయకుమార్, కార్తిక్, భూపాల్, అమరనాథ్, శ్రీధర్, లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు.

బంగారుపాళ్యం: జిల్లా తెలుగుదేశం పార్లమెంట్ అధ్యక్షులు పులివర్తి నాని జిల్లా పార్లమెంట్ పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కోకా ప్రకాష్ నాయుడు, దుర్గి జయచంద్ర నాయుడు, చల్లగుండ్ల రమణ, కోక మాధవ నాయుడు, బెజవాడ అశోక్ కుమార్ నాయుడు, మద్దిపట్ల బాబు నాయుడు, సంతోష్ సోమవారం ఆయన కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

75 సంవత్సరాల కల నెరవేరనుంది

ప్రజాశక్తి- కార్వేటినగరం: కనికాపురం గ్రామప్రజల కల ఏడు దశాబ్దాల అనంతరం నెరవేర నుందని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. కొటార్వేడు పంచాయతీ కనికాపురం గ్రామాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులతో పాటు అధికారులతో కలసి సందర్శించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన గ్రామానికి రోడ్డు సౌకర్యం లేదని గ్రామస్తులు ఎంపీపీ దష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. దీంతో స్పందించిన ఎంపీపీ లతబాలాజీ వెంటనే అధికారులతో కలసి గ్రామాన్ని సందర్శించి రోడ్డు నిర్మాణానికి ప్రణాళిక సిద్దం చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. వారం రోజుల్లో కనికాపురం గ్రామస్తుల కలలు నెరవేరనుందని చెప్పారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ శీలారాణి, కేఎంపురం సర్పంచ్ వెంకటేష్. ఎంపీడీఓ మోహన మురళీ, కార్యదర్శి వాణి, వైఎస్సార్‌సీపీ నాయకులు జేమ్స్, పురంధర్, ఎంపీటీసీ మురగయ్య, లోకనాధనాయుడు, కాపు నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు ఏర్పాటుకు రోడ్డును పరిశీలిస్తున్న ఎంపీపీ లతబాలాజీ

ఉండటానికి ఇల్లు కల్పించండి మహాప్రభో..

ప్రజాశక్తి- పాలసముద్రం : స్వామి మాకు కాస్త ఉండడానికి గూడు కల్పించండి మహాప్రభు అంటూ భర్త కోల్పోయిన మహిళ అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునే నాథుడు లేదని సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టింది. ఈ సందర్భంగా బాధిత మహిళ మాట్లాడుతూ తిరుమల రాజపురం దళితవాడకు చెందిన కలయివానికి ప్రభుత్వం ఇంటిస్థలం మంజూరు చేసిందని ఆ స్థలంలో అధికారులు కూడా ఇల్లు కట్టించుకోపోతే రేషన్‌కార్డు రద్దు చేస్తారని కూడా భయం పెట్టారని దీనిని నమ్మి ఇల్లు కట్టుకోవడానికి లక్ష రూపాయలు ఇచ్చించి బేస్మెంట్ వేసినట్లు తెలిపింది. అయితే సచివాలయానికి వెళ్లి తనకు బిల్లు పెట్టండి అని ఆరునెలలుగా తిరుగుతున్నా పట్టించుకునే నాథుడు లేదని వాపోయింది. అసలే భర్త లేదు.. అందులోనూ ముగ్గురు పిల్లలు పెట్టుకుని ఎక్కడ ఉండాలో తెలియని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేసింది. ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను బిల్లు అడిగితే ఏమి సమాధానం చెప్పలేదని, అసలే చలికాలం ముగ్గురు పిల్లలను పెట్టుకుని ఎక్కడ ఉండాలో తెలియలేదని కన్నీంటిపర్యంతమైంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరింది.

ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ముగ్గురు పిల్లలతో నిరసన చేస్తున్న మహిళ

సంక్షిప్త వార్తలు

'కుష్టు'ని గుర్తించేందుకే ఇంటింటి సర్వే

ప్రజాశక్తి- సోమల : కుష్టువ్యాధి లక్షణాలు కలిగిన వారిని గుర్తించడంలో వైద్యసిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. కుష్టువ్యాధి నివారణ వారోత్సవాల సందర్భంగా ఇరికిపెంట పంచాయతీలో ఏఎన్ఎం మదనిక, ఆశా కార్యకర్త గుణవతి, ఇతర వైద్యసిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ఇంటిలోని వారికి కుష్టువ్యాధి లక్షణాలు ఉన్నాయా అని గుర్తించి ఉంటే వారి వివారాలు నమోదు చేసుకుని నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలు వాడాల్సిన మందులపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టు అంటువ్యాధి కాదని వెంటనే గుర్తించి సరైన సమయంలో చికిత్స తీసుకుంటే నయమవుతుందని ఇందుకోసం అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచిత పరీక్షలు మందులు అందజేస్తారని తెలిపారు.

విద్యుత్ ఇన్వర్టర్ వితరణ

ప్రజాశక్తి- వెదురుకుప్పం: చవటగుంట గ్రామంలో వెలిసిన శ్రీశ్రీ ఆవుదేవర నందీశ్వర శివాలయంకు చవటగుంట భారతంమిట్టకు చెందిన, కస్తూరి నారాయణ దంపతులు విద్యుత్ఇన్వర్టర్‌ను సోమవారం వితరణగా అందజేశారు. నందీశ్వరాలయం నిత్యం వెలుగులో ఉండాలని భావించి ఇన్వర్టర్ స్వామినాథరెడ్డి, ఢిల్లీ ప్రసాద్‌రెడ్డికి అందజేసినట్లు తెలిపారు.

కార్యక్రమంలో సభాపతి రెడ్డి, పద్మనాభరెడ్డి పాల్గొన్నారు.

రోడ్లపై మురుగునీరు

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని పాతపేట గ్రామపంచాయతీ పరిధిలోని ఓ కాలనీలో డ్రైనేజీ కాలువ లేక సిసి రోడ్లపై మురుగునీరు పొంగిపొర్లుతోంది. దీన్ని స్థానిక సచివాలయ సిబ్బంది చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీని వలన రోడ్లులో స్కూల్‌కు వెళుతున్న విద్యార్థులు, స్థానిక ప్రజలు చాలాఇబ్బంది పడుతూ ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో నూతనంగా డ్రైనేజీ కాలువలు నిర్మించి మురికినీరు రోడ్డుపై రాకుండా నివారించాలని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఏడుగురు జూదరులు అరెస్టు

ప్రజాశక్తి- పులిచెర్ల: మండలంలో సోమవారం పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు కల్లూరు ఎస్సై రవిప్రకాష్ రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు... పులిచెర్ల పంచాయతీ పరిధిలోని గొల్లవానిచెరువు సమీపంలోని మామిడితోటలో సోమవారం మధ్యాహ్నం పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారివద్ద నుంచి రూ: 7500 నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కల్లూరు వైద్యాధికారిణి

జానకీరావుకి కలెక్టర్‌చే సత్కారం

ప్రజాశక్తి- పులిచెర్ల: విధి నిర్వహణలో అందిస్తున్న నిస్వార్థ సేవలకు ఫలితంగా కల్లూరు ప్రభుత్వ ప్రాథమిక వైద్యాధికారిణి జానకీరావును సోమవారం జిల్లా కలెక్టర్ హరినారాయణన్ సత్కరించారు. గ్రామీణ ప్రజలకు ఉత్తమ వైద్యం, ఆరోగ్య సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఫ్యామిలీ డాక్టర్ విధానం అనే కార్యక్రమాన్ని గతనెలలో 21న ప్రవేశపెట్టింది. కల్లూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టిన ఫ్యామిలీ డాక్టర్ విధానం 30 రోజుల్లోనే మంచి ఫలితాలు కనిపించడంతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం డాక్టర్ జనకీరావును కలెక్టర్ హరినారాయణన్ సత్కరించారు. విలేజ్ డాక్టర్ కాన్సెప్ట్ అమలులో మెరుగైన వైద్యసేవలు అందించడం అభినందనీయమని కలెక్టర్ అభినందించినట్లు వైద్యాధికారిణి జనకీరావు తెలిపారు. కలెక్టర్ సత్కారంతో తన బాధ్యత మరింత పెరిగినట్లు ఆమె తెలిపారు.

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIL FIRST CLASS MAGISTRATE: PUTTUR
I.A.NO. 33 OF 2021
O.S.NO. 8 OF 2021

Between:
Smt.K.Sandhya, W/o T.Lakshmanan, Puttur Town. ...Petitioner/Plaintiff
AND
1. Sri B.Harikrishna Naik S/o Late B.Lakshmanan NaikB.L.Naik, residing at Narayanapuram Thanda Village.Kamakuppam Mandal, Chittoor District, A.P.
2. The Depot Manager,AP'SRTC, Sathyavedu Depot,Sathyavedu.
...Respondent/Defendants

NOTICE TO THE RESPONDENTS IN IA.NO.33/2021 UNDER ORDER38 RULE 5 OF CPC BY PUBLICATION

To,
1. Sri B.Harikrishna Naik S/o Late B.Lakshmanan Naik B.L.Naik.- Narayanapuram Thanda-Ramakuppam Mandal.
2. The Depot Manager, APSRTC, Sathyavedu Depot, Sathyavedu.-Garmishee
Sir,
Please take notice that the plaintiff has filed the above suit and also I.A.No.33/2001 for the attachment of petitionschedule deathbenefits of deceased B.Lakshman Naik B.L.Naik for the recovery of the suitamount by way ot attachment. The amounts are pending with garnisheethe Depot Manager, APSRTC, Sathyavedu directing him not to disburseamount until to the disposal of the suit.
Please take notice that the above I.A.No.33/2021 is posted to 25-11-2022 before this Hon'ble court for hearing in the suit and petition.You are hereby directed to appear on 25-11-2022 at 10.30 AM without fail to appear on that day either in person or through advocate the matter willbe decided as exparte and next step will be ordered in the petition and the suit.

//This is order of this Hon'ble Court//
V.UDHAYAKUMAR, B.Com.,B.L.,
Advocate For Petitioner/Plaintiff,
Puttur.

జనరల్ న్యూస్

ఎల్లంకివారిపల్లిలో రీసర్వే ప్రారంభం

ప్రజాశక్తి- పులిచెర్ల: మండలంలోని ఎల్లంకివారిపల్లి సచివాలయంలో సోమవారం జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకంలో చేపడుతున్న భూముల రీసర్వేను లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా మండల కోఆప్షన్ సభ్యులు సైఫుల్లా, ఏఎంసీ డైరెక్టర్ మునిరత్నం మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ చరిత్రలో ప్రప్రథమంగా ప్రభుత్వం భూముల రీసర్వే పథకాన్ని అమలుచేస్తోందన్నారు. భూ యజమానుల ఆస్తులకు శాశ్వతహక్కును కల్పించేందుకు రీసర్వే ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. భూ హద్దుల విషయంలో గొడవలు, క్రయవిక్రయాల్లో వహాటు చేసుకునే వివాదాలకు సర్వే చెక్ పెడుతుందన్నారు. అస్తవ్యస్తంగా, తప్పుల తడకగా ఉన్న భూ రికార్డులను స్వచ్ఛీకరణ చేసి వివాదాలను రూపు మాపేందుకు సీఎం జగన్మోహన్ రెడ్డి కషి చేస్తున్నారన్నారు. అత్యాధునిక పరికరాలతో రీసర్వే చేయడం వలన సర్వే పారదర్శకంగా ఉంటుందని తెలిపారు. పొసంవారిపల్లి మాజీ సర్పంచ్ వెంకటేష్, నాయకులు రాజమూర్తి, సురేంద్ర, రుకేష్, సర్వేయర్ ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి శ్రీ బాబు, వీఆర్ఓ రాజశేఖర్, వీఆర్ఏ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కొత్త మెనూ అమలు చేయాలి : ఎంఈఓ

మధ్యాహ్న భోజనం తనిఖీ చేస్తున్న ఎంఈఓ

ప్రజాశక్తి- పలమనేరు : ప్రభుత్వ బడుల్లో సోమవారం నుండి విద్యార్థులకు పోషక విలువలతో కూడిన జగనన్న గోరుముద్ద కొత్త మెనూ అమలు కానుందని మండల విద్యాశాఖ అధికారిని పి.లీలారాణి తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం మండలంలోని బొమ్మిదొడ్డి, నార్త్ పాఠశాలలో మెనూను పరిశీలించి రుచి చూసి సంతప్తిని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాల విద్యావిభాగం మిడ్‌డే మీల్స్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. విద్యార్థులకు పోషకాహారంతో కూడిన మెనూను పక్కాగా అమలు చేయాలని ప్రభుత్వ పాఠశాలకు సూచించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిఆర్పి సిబ్బంది పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి- వెదురుకుప్పం : మండలంలోని మారేపల్లి దళితవాడకు చెందిన కాలయ్య కుమారుడు హేమశేఖర్, చింతలగుంట దళితవాడకు చెందిన అయ్యప్పలు వెదురుకుప్పం మండలం నుండి చిత్తూరుకి ఆదివారం రాత్రి వెళుతుండగా కొత్తపల్లిమిట్ట దీపిక కళ్యాణ మండపం దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈప్రమాదంలో హేమశేఖర్ అక్కడకక్కడే మతిచెందాడు. అయ్యప్పకు తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రోడ్డు ప్రమాదంపై పూర్తిస్థాయిలో వివరాలు తెలుసుకున్న డిప్యూటీ సిఎం కె.నారాయణస్వామి పెరుమాళ్ళపల్లి ఎంపిటిసి సభ్యులు తోకల మురళిరెడ్డితో మాట్లాడి మతుని కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. వెంటనే స్పందించిన ఎంపిటిసి తోకల మురళి రెడ్డి సోమవారం మారేపల్లి దళితవాడకు వెళ్లి మతదేహానికి పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. అనంతరం రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. ఎంపిటిసి వెంట సర్పంచులు అన్నురాశి, శశి ఆనంద రెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి- గంగవరం: స్థానిక గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఐఈఓ చంద్రశేఖర్, గంగవరం ఎంఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం పరుశురాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు క్రీడాపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను, సర్టిఫికెట్లను అందజేసినట్లు తెలిపారు.